క్లుప్తంగా

పత్తి రైతులకు అవగాహన

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పత్తి రైతులకు అధిక దిగుబడిపై దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధి మునేష్ మాట్లాడుతూ పత్తి పంటను తొలగించిన అనంతరం పూర్తిగా తగులబెట్టకుండా బొగ్గులా కాల్చుకుని దానికి సహజ ఎరువులను కలిపి భూమిలో దున్నినట్లయితే పత్తి పంట అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు తోటకూర లింగస్వామి, శేఖర్, సైదులు, ప్రవీణ్, వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల: మండలంలోని వనిపాకల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతూ గురుకుల పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల హెచ్‌ఎం కౌసల్య, సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, ఎస్‌ఎంసీ చైర్మన్ మేడి ఉపేందర్, సంస్థ సభ్యులు ఎల్లాచారి, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

నేడు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

చండూరు : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో లైట్ అండ్ లైఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

మర్రిగూడ: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ చైర్మన్ వల్లంల సంతోష్‌యాదవ్ మర్రిగూడ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముత్యంరెడ్డి, రాజు, నర్సింహ, అబ్బయ్య, ముత్యాలు, గిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఆకారం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సర్పంచ్ కందాల సమరంరెడ్డి ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ వలిశెట్టి సైదులు, దశరథ, అయితగోని వెంకన్న, బైరు రాజు, గద్దల ముత్తయ్య, క్రీడల నిర్వాహకులు గద్దపాటి లెనిన్, రాజు, బొడ్డు విజయ్, మందుల అనిల్, ఉబ్బల యాదగిరి, సూరారపు శ్రీకాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులను కలిసిన పీఏసీఎస్ చైర్మన్



బొకే అందజేస్తున్న వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

చిట్యాల: మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డిని మంత్రులు అభినందించారు. వారివెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మపాపయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, గంగాపురం భాస్కర్, ఏదుళ్ల అజిత్‌రెడ్డి ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి

రామగిరి(నల్లగొండ): నల్లగొండ జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని శ్యాంసుందర్, కోట మల్లికార్జునరావు, జూకూరి రమేష్, అంకతి వెంకటరమణ, నెమ్మాని కాంతారావు, అంగిరేకుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే వీరేశం వినతి



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం కలిశారు. నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. వీరేశంతోపాటు సీఎంను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, మాన కొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ కలిశారు.

వివేకానందుడి జీవితం ఆదర్శం



నల్లగొండలో విద్యార్థినికి పుస్తకాలు అందజేస్తున్న డీఈఓ భిక్షపతి



పూలమాల వేస్తున్న నీలగిరి మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్

రామగిరి(నల్లగొండ): స్వామి వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శనీయమని డీఈఓ భిక్షపతి అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువజన దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు పుస్తకాలు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్లు డాక్టర్ నాగుల వేణు, ప్రోగ్రాం ఆఫీసర్లు యాదగిరిరెడ్డి, ఎం.వెంకట్‌రెడ్డి, శీలం యాదగిరి, డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి, కె.శివరాణి, వీరయ్య, అధ్యాపకులు డాక్టర్ కృష్ణకౌండిన్య, డాక్టర్ వెల్లంకి, శ్రీనాథ్‌పటేల్, వెంకట్‌రమణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డులో గల వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు ఇరుగు శ్రీరామ్, ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ కాసం సత్యం జీ, ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ గార్లపాటి వెంకటయ్య, ఆర్ఎస్ఎస్ ప్రాంత పర్యావరణ ప్రముఖ్ రాంరెడ్డి, బండారు ప్రసాద్, కూతురు లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి, గోపాల్‌రెడ్డి, చక్రధర్ వెంకయ్య, తులసి, లక్ష్మి, నీరజ, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: స్వామి వివేకానందను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో వివేకానంద విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణయాదవ్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పగిళ్ల కృష్ణ, సింగం రమేష్, గడ్డం దశరథ, జెరిపోతుల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో ఉన్న వివేకానంద విగ్రహానికి మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు గుర్రం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

యువజన సంఘాల ఆధ్వర్యంలో..

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌రెడ్డి, బోనగిరి దేవేందర్, మాతంగి అమర్, గుండ్లపల్లి బంగారయ్య, సిరిగిరి సురేష్‌రెడ్డి, బొజ్జ మహేష్, అనినాష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: మండలంలోని వెలిమినేడు, సుంకెనెపల్లి గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంశల అనిల్‌కుమార్, వెల్దె రాఘవరెడ్డి, సుర్కంటి మహేందర్‌రెడ్డి, అంతటి నర్సింహ, చెన్నోజు సాయి కిరణ్‌చారి, బుంగ కిరణ్, ఆవుల మహేష్, ఆవుల సత్యనారాయణ, వంశీచరణ్ పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : స్వామి వివేకానంద 161వ జయంతిని మండలంలోని మునుకుంట్ల గ్రామంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూత్ ఉపాధ్యక్షుడు ముడుసు నర్సింహ, ముడుసు శంకర్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పసుల సైదులు, రామలింగయ్య, గోవర్ధన్, క్రాంతికుమార్, వెంకన్న, రాంబాబు, పరుశురాం, సురేందర్, బాబు, నిషిత్ పాల్గొన్నారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో యూత్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 85 మంది యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పానుగోటి దామోదర్‌రావు, ఉపాధ్యక్షుడు ఎడ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటంపేట ఆంజనేయులు, మహేశ్వరం, రమేష్, వీరమళ్ల రమేష్, రాజేందర్‌నాయక్, అభిలాష్, దశరథ, నరసింహ, శేఖర్, పెద్దులుగౌడ్, శ్రీరాం, నీలా శంకర్, సాయి, మమత తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ: రక్తదానం చేస్తున్న యువకులు



కట్టంగూర్ : నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

స్ఫూర్తినిచ్చే కథలను పఠనం చేయాలి



మాట్లాడుతున్న ఆర్‌వీ. కర్ణన్



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

- వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్‌వీ.కర్ణన్

రామగిరి(నల్లగొండ): జీవితానికి స్ఫూర్తిని కలిగించే పుస్తకాలను పఠనం చేయాలని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని మాన్‌ఫోర్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం జరిగిన వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన పరిశోధనలు, విజయాన్ని పొందిన వ్యక్తుల పుస్తకాలను చదవడం వల్ల విద్యార్థులు స్ఫూర్తిని పొందుతారని అన్నారు. నేడు ఉన్న టెక్నాలజీ ద్వారా అన్ని నేర్చుకోవచ్చు కానీ విలువలను మాత్రం నేర్పించేది విద్య మాత్రమే అన్నారు. అటువంటి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. సినీ నటుడు మధునందన్ మాట్లాడుతూ కష్టపడి చదివితే జీవితంలో సుఖపడవచ్చన్నారు. అంతకు ముందు వారికి ఎన్‌సీసీ కేడెట్లు మార్చ్‌ఫాస్ట్‌తో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రత్యేక అతిథులు ఆనంద్‌రావు, జలేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బ్రదర్ బాలఇన్నా, కరస్పాండెంట్ బ్రదర్ హృదయ్‌కుమార్‌రెడ్డి, బ్రదర్ చాకో, బ్రదర్ పి.టి జోసెఫ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

చిట్యాల: ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల రికార్డుల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శులు రికార్డులు పరిశీలించాలని డీఆర్‌డీఓ కాళిందిని అన్నారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ పనులను ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. 01 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు జరిగిన 226 పనులకు సంబంధించి రూ.2,22,31,680 విలువ గల పనులపై సోషల్ ఆడిట్ చేశారు. అడిషనల్ డీఆర్‌డీఓ కె.నవీన్‌కుమార్, అసిస్టెంట్ పీడీ వై.యుగేందర్‌రెడ్డి, అంబుడ్స్‌మన్ షెహరీ, డీవీఓ వేణుగోపాల్‌రావు, ఎంపీడీఓ బి.లాజర్, ఏఎం డీవీఓ గౌతమి, ఏపీఓ వి.శ్రీలత, ఏఎస్ఆర్‌పీ వి.రాజు, టీఏ రమణ, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. కాగా ఓపెన్ ఫోరంకు ప్రజాప్రతినిధులు, ప్రజలు, కూలీలు ఎవరూ హాజరు కాలేదు.

రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కరీంపాష

కనగల్: మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ కరీంపాష అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఎలాంటి తీర్మానాలు లేకుండానే సాదాసీదాగా ముగిసింది. ఎంపీపీ కరీంపాష మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం ప్రజాప్రతినిధులు పనిచేయాలన్నారు. సర్పంచ్‌లకు చివరి సమావేశం కావడంతో ఎంపీపీ భావోద్వేగానికి గురై మాట్లాడారు. సమావేశంలోనే కొద్దిసేపు కన్నీరు పెట్టుకున్నారు. ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌ల పదవీ కాలం ఈ నెలఖరుకు ముగుస్తున్నందున పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. దర్వేశిపురం నుంచి రేగట్టె వరకు రోడ్డు విస్తరణకు ప్రతిపాదనలు పంపామని, మంత్రి కూడా అంగీకారం తెలిపారని అన్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్లకు హద్దులు గుర్తించి మొక్కలు నాటేవిధంగా చూడాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్ జ్యోతి, వ్యవసాయాధికారి అమరేందర్‌గౌడ్, ఏఈలు రాజశేఖరాచారి, షఫీ ఎంఈఓ రాములు, డాక్టర్ వరూధిని, ఏపీఎం నరహరి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



చండూరు : పుల్లెంలలో అక్షింతలు అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



చిట్యాలలో అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

చిట్యాల: అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసిన శ్రీరాముడి అక్షింతలకు చిట్యాల పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో శ్రీరామ భక్త మండలి సభ్యులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా శివాలయం నుంచి సీతారామ లక్ష్మణ హనుమంత విగ్రహాలను ఊరేగింపుగా దుర్గా ఆలయానికి తీసుకువచ్చి కలశ స్థాపన పూజలు నిర్వహించారు. అనంతరం అక్షింతలను పట్టణంలో భజనలతో ఊరేగింపు నిర్వహించి ఇంటింటికీ పంపిణీ చేశారు. అయోధ్య రామాలయ నిర్మాణానికి కరసేవలో పాల్గొన్న కన్నెబోయిన మహాలింగం, సూర్యనాయణ అంబరీష్‌శర్మ, నాళబోయిన నర్సింహ, గుండ్ల నర్సింహ, పొట్లపల్లి అశోక్‌లను పట్టణ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీతారమేష్, సిలివేరు మౌనిక శేఖర్, పాటి మాధవరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆలయాల చైర్మన్లు రంగా వెంకన్న, శీలా సత్యనారాయణ, ఎడ్ల అనంతరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, శివశంకర్‌రెడ్డి, చికిలంమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్, ఎడ్ల మహాలింగం, గుండాల నరేష్‌గౌడ్, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

చండూరు: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను చండూరు మండలంలోని పుల్లెంల గ్రామంలో భక్తులు పంపిణీ చేశారు. ముందుగా రామాలయంలో అక్షింతలకు పూజలు నిర్వహించారు. బొబ్బల మురళీమనోహర్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, పాలకూరి రాములు, కిరణ్‌కుమార్‌రెడ్డి, బొడ్డు సత్తయ్య, గానుగు విష్ణుమూర్తి, ఇరిగి శివ, బొబ్బల జనార్దన్‌రెడ్డి, రంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నకిరేకల్: తాళం వేసి ఉన్న ఇళ్లల్లో దొంగతనాలు జరుగుతున్నందున సంక్రాంతి పండుగ సెలవుల్లో ఊళ్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నకిరేకల్ సీఐ రాజశేఖర్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటికి తాళం వేసి వెళ్లేవారు ముందస్తుగా తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలిపాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు ఉంటే డయల్ 100 లేదా 8712670145 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

15న ముగ్గుల పోటీలు

మునుగోడు: సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 15న మునుగోడు సెయింట్ జోసఫ్ పాఠశాల మైదానంలో జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి రవి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనాలనుకునే మహిళలు 96660 66237 నంబర్‌కు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. మొద టి బహుమతి రూ.5వేల విలువగల చీరతోపాటు రూ.5వేల నగదు, రెండో బహుమతి రూ.3వేల విలువ గల చీర రూ.3 వేల నగదు, మూడో బహుమతి రూ.2వేల విలువ గల చీర రూ.2 వేల నగదు అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు.

14 న మంత్రి కోమటిరెడ్డి రాక

నల్లగొండ : ఈ నెల 14వ తేదీన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండకు రానున్నారు. రామాలయంలో జరిగే గోదాదేవి కల్యాణ మహోత్సవంలో పాల్గొంటారు. సాయంత్రం తిరిగి హైదరాబాదుకు వెళ్లనున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు : పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలెండర్‌ను మార్కండేశ్వర ఆలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారు కోడి గిరిబాబు, ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్,ఎ పద్మశాలి సంఘ పట్టణ ఉపాధ్యక్షులు జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేంద్ర, గంజి శ్రీనివాసులు, కర్నాటి మార్కండేయ, చెరిపెల్లి అంజయ్య, చిట్టిపోలు వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

నల్లగొండ టూటౌన్: అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామన్న హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా తక్షణమే రుణాలు మాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు శుక్రవారం కలెక్టర్ హరిచందనకు వినతిపత్రం అందజేశారు. ఆరు గ్యారంటీలను నిర్దిష్ట కాల పరిమితిలో అమలు చేసేలా మండల, జిల్లా స్థాయిలో అధికారులను నియమించి,అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, వేమిరెడ్డి భిక్షంరెడ్డి, గుండా నవీన్‌రెడ్డి, దాసోజు యాదగిరాచారి, వెంకట్‌రెడ్డి, యాట మల్లారెడ్డి ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు

నీలగిరిలో అభివృద్ధి పనుల పరిశీలన

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని పలు అభివృద్ధి పనులను కలెక్టర్ హరిచందన శుక్రవారం పరిశీలించారు. ఐటీ హబ్‌ను పరిశీలించి కంపెనీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జంక్షన్‌లు, ప్రతిపాదిత సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, రైతు బజార్‌ను పరిశీలించి కూరగాయల రైతులతో మాట్లాడారు. మేకల అభినవ్ ఔట్‌డోర్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించారు. స్విమ్మింగ్ పూల్‌లో చిన్నచిన్న మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి త్రైక్వాండో, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్ణీత కాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రవి, పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయ్య, ఈఈ భూమన్న, ప్రజారోగ్య ఈఈ సత్యనారాయణ, తహసల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కళ్లెం యాదగిరిరెడ్డికి నివాళి

నల్లగొండ టూటౌన్: తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కళ్లెం యాదగిరిరెడ్డి 81వ జయంతి సందర్భంగా నల్లగొండ సమీపంలోని నేచర్ స్మార్ట్‌సిటీలో ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పానగల్‌లోని చైల్డ్‌కేర్ సెంటర్‌లో అనాథ బాలలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు, నోట్‌బుక్స్, పుస్తకాలు పంచిపెట్టారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కుటుంబ సభ్యులు భీష్మారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

'కేంద్ర దాడిని తిప్పికొట్టాలి'

నల్లగొండ టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో పనిహక్కుపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీకి ఆధార్ అనుసంధానాన్ని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు, జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, కత్తుల లింగస్వామి, పిల్లుట్ల సైదులు, లూర్దుమేరీ, మారయ్య, మన్నె భిక్షం పాల్గొన్నారు.

నేటి నుంచి 'నిష్కళంకమాత' స్వర్ణ జూబ్లీ వేడుకలు

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధి చిన్నపురి గ్రామం(కమ్మగూడెం)లో ఉన్న చర్చి(నిష్కళంక మాతా దేవాలయం) నిర్మించి 50 సంవత్సరాలు పూర్తయింది. దీంతో ఈ నెల 13, 14, 15 తేదీల్లో స్వర్ణ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నారు. 13న జెండా ప్రదక్షిణ ఆవిష్కరణ, 14న దివ్యబలిపూజ, వత్తులు బత్యాలు, సాంస్కృతి కార్యక్రమాలు, 15న పీఠాధిపతులైన కార్డినల్ పూల ఆంథోని, గురువులు, మత కన్యలు విశ్వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చర్చి ఫాదర్ గ్రాగోరి తెలిపారు. కాగా 1974 సంవత్సరంలో ఇటలీ దేశానికి చెందిన ఫాదర్ లూయిస్ పెజ్జోని ఈ చర్చిని నిర్మించారు. ఈ చర్చిలో ఉండే ఫాదర్ నాటి నుంచి నేటి వరకు ప్రతిరోజు పూజలు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

నేడు ఓపెన్ ఫోరం

చండూరు : మండలంలో జరిగిన ఉపాధిహామీ పనులపై మూడు రోజులుగా అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ యాకూబ్ నాయక్ తెలిపారు.

కనులపండువగా కూడార్రై ఉత్సవం



జిల్లా కేంద్రంలోని రామాలయంలో వేడుకల్లో పాల్గొన్న అర్చకులు, భక్తులు




చిట్యాల: నేరడలోని రామాలయంలో స్వామివారికి సమర్పించిన ప్రసాదాలు

రామగిరి (నల్లగొండ): ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నల్లగొండలోని రామగిరి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం కూడార్రై ఉత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. భక్తులు వేకువజామునుంచే అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు 108 ఇత్తడి గంగాళాలతో చక్కెర పొంగలి పాయసం ప్రసాదంగా స్వామివారికి నివేదించారు. సాయంత్రం సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణ నిర్వహించారు. రాత్రి ఆండాళ్ అమ్మవారిని మనోహరంగా అలంకరించి నిరాట్ ఉత్సవం నిర్వహించారు.

చిట్యాల: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరడ గ్రామంలో గల శ్రీ అండాళు ఆచార్య సహిత శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయంలో కూడర్రై ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 106 గంగాళాల ప్రసాదాలను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 27వ పాశురంతో అర్చనలు చేశారు.

అలరించిన ముగ్గుల పోటీలు



బహుమతులు అందజేస్తున్న బొడ్డుపల్లి లక్ష్మి



రవీంద్రనగర్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

నకిరేకల్: మున్సిపాలిటీలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి పుష్ప ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 15,4,8 వార్డుల కౌన్సిలర్లు యాసారం లక్ష్మీ వెంకన్న, గాజుల సుకన్య, పన్నాల పావని, నకిరేకల్ మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, నిర్వాహకులు రఫీ, బబ్లూ, మతీన్, మైనార్టీ నాయకుల ఎండీ అమ్జద్ షరీఫ్, షబానా, జాకీర్, బాబా, అఫ్రాన్, జానిమియా, నవీద్, నసీర్ బాబా, అప్సర్ పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఐద్వా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ప్రతినిధులు చెన్నబోయిన నాగమణి, బహురోజు ఇందిరా, గింజల లక్ష్మీ, స్వరుప, మంగమ్మ, ఈరమ్మ, అనిత, రేణుక, మణెమ్మ పాల్గొన్నారు.

హౌజింగ్‌బోర్డులో ముగ్గుల పోటీలు

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలో జహంగీర్‌బాబా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ప్రతిభ చాటుతున్నారని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ విజయ, లయన్స్ క్లబ్ సభ్యులు నాగమణి, పుష్ప, కాంగ్రెస్ నాయకులు కొప్పు ప్రవీణ్, ఎండీ.ఇమ్రాన్, సల్మాన్, భాగ్య, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ: పట్టణంలోని ఐదో వార్డు శ్రీనివాస కాలనీలో కాంగ్రెస్ నాయకులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు కాంగ్రెస్ నాయకులు ఇంతియాజ్ హుస్సేన్, ఇంతియాజ్ అలీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కల లలిత, గోలి జయమ్మ, కంచర్ల ఆనంద్‌రెడ్డి, కనగంటి నరేందర్‌గౌడ్, కంభంపాటి జానయ్య, రిజ్వాన్, వైష్ణవి పాల్గొన్నారు.